విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రైతులను దళారీల దోపిడీ నుండి కాపాడాలి

విశాలాంధ్ర-పెనమలూరు : రైతులు, కౌలు రైతులను దళారీల దోపిడీ నుండి ప్రభుత్వం కాపాడాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి టీ తాతయ్య డిమాండ్ చేశారు. సీపీఐ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం జమలయ్య, తాతయ్య పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు సమీపంలో గొడవర్రులో పర్యటించారు. వారు మాట్లాడుతూ రోడ్లు పక్కన ఏర్పాటు చేసుకున్నటువంటి ధాన్యాన్ని అమ్ముకునే సందర్భంలో రైతులు, కౌలు రైతులు మాట్లాడుతూ తమ ఆవేదనని రైతు నాయకత్వానికి తెలియపరుచుకున్నారన్నారు. 40 కిలోల ధాన్యం అమ్మితే 800 రూపాయలు ధర నిర్ణయించి 800 రూపాయల నుండి 100 రూపాయలు దళారీలకు, పాలకవర్గాలకు చేరే విధంగా అధికారులు ఏర్పాటు చేస్తున్న విధానాన్ని ఖండించారు. ప్రతి బస్తా కి రెండు కిలోలు తడి శాతం అని చెప్పి మరియు మిల్లు యజమానులకు పంపే క్రమంలో ట్రాన్స్పోర్ట్ ఖర్చుల కింద మరి కొంత అమౌంట్, అలాగే రైతులకి డైరెక్ట్ గా ధాన్యం డబ్బులు ఇవ్వకపోగా పొలము యొక్క యజమాని ఎకౌంట్లో వేయటం తద్వారా రైతులు కౌలు రైతులు వాళ్ల దగ్గర నుంచి డబ్బులు తీసుకోమని చెప్పడం ఈ క్రమంలో రాత్రనగా పగలనగా ఆరుకాలం శ్రమించి పంటను పండించిన కౌలు రైతులు, రైతులు ప్రభుత్వ అధికారుల దగ్గర రైతు భరోసా కేంద్రాల దగ్గర పడికాపు కాసి తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్న విధానాన్ని పి జమలయ్య టీ తాతయ్య తీవ్రంగా ఖండించారు. రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇంతవరకు తుఫానుకు

నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అధికారులు కలుగజేసుకొని రైతులకు కౌలు రైతులకు న్యాయం చేయాలని, వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించుకుంటే అన్ని కార్మిక సంస్థలను కలుపుకొని పోరాటం ఉధృతం చేస్తామని రాష్ట్ర నాయకులు వెంకట రామయ్య అన్నారు. శనివారం కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్దగల ధర్నా చౌక్‌లో అంగన్వాడీలు వ్యక్తం చేస్తున్న నిరసన 26వ రోజుకు చేరిన సందర్భంగా వారికి మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేసి మినీ సెంటర్లన్నీ మెయిన్ సెంటర్లు గా మార్చాలి అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలకు పెంచాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వర్కర్, హెల్పర్, మినీ వర్కర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అందరికీ మినిమం ఆఫ్ టైమ్ స్కేల్, హెచ్ ఆర్ ఏ డిఏ అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్స్ ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టి నిబంధనలు పాటించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఓ ఎల్ రావు, కోశాధికారి నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి రవి, కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, పట్టణ కార్యదర్శి జయరావు, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, ఎల్ఐసి యూనియన్ నాయకు లు ఎం కిషోర్, చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-గూడూరు: నిరుపేదలకు అండగా వారి ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, వారికి మద్దతుగా నిలవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ లబ్ధిదారులకు సూచించారు. వైఎస్సార్ పింఛన్ కానుక పథకం కింద ప్రభుత్వం 2024 జనవరి 1 నుండి పింఛన్లు నెలకు 3 వేల రూపాయలకు పెంచిన సందర్భంగా శుక్రవారం గూడూరు, మల్లవోలులో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు కూడా మంజూరు పత్రాలతో పాటు పెంపు చేసిన 3 వేల పింఛను డబ్బులు, సీఎం లేఖ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గూడూరు మండల పరిధిలో కొత్తగా పింఛన్ మంజూరైన 150 మందితో కలిపి మొత్తం 8579 మంది లబ్ధిదారులకు నెలకు 3 వేల చొప్పున రూ..2,53,76,500 అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వలంటీర్లు ప్రతి నెల 1వ తేదీనే నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తెల్లవారక ముందే తలుపు తట్టి పింఛన్లు మీ చేతుల్లో పెడుతున్న విషయం మరచిపోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదనరావు, జడ్పీటిసి వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణ, కారుమంచి కామేశ్వరరావు రైల్వే బోర్డు మెంబర్ రత్నారావు, వైస్ ఎంపీపీ ఎస్.కుటుంబరావు, గూడూరు సర్పంచ్ సులోచన రాణి, మల్లవోలు సర్పంచ్ బొర్రా సాంబశివయ్య, ఎంపీడీవో డి సుబ్బారావు, తాసిల్దారు బి.వి ప్రసాద్ స్థానిక నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిజోగి రమేష్ కోరారు. ఈ మేరకు శనివారం పెడన మండలంచెన్నూరు గ్రామ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి జోగి ఆయన తనయుడు జోగి . రాజీవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఎంపీపీ రాజులపాటి.వాణి, వైస్ ఎంపీపీ యాదవ్ రెడ్డి వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ చారుమతి, ఎంపీటీసీ కాటం నాగమణి, ఎంపీడీవో వి రెడ్డయ్య, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ హేమ స్రవంతి, పంచాయతీరాజ్, హౌసింగ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సిబ్బందిపై 'ఎస్మా'చట్టమా..?

విశాలాంధ్ర-కూచిపూడి : తమ సమస్యల సాధనకై శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలుతోపాటు సమ్మె చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది పై ప్రభుత్వం' ఎస్మా' చట్టం ప్రయోగించడం పట్ల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు తీవ్రంగా ఖండించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుని హెూదాలో ఉన్న సమయంలో నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు కోసం గత 25 రోజులుగా విధులు బహిష్కరించి నిరాహార దీక్షలు చేస్తున్న మొవ్వఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనిఅంగన్వాడీ సిబ్బంది శిబిరాన్ని 26వ రోజైన శనివారం సందర్శించి సంఘీభావం తెలుపుతూ ప్రసంగించారు. అలాగే ఆరు నెలలపాటుసమ్మెకాని,ఏ విధమైన నిరసనలు నిర్వహించరాదని ఉత్తర్వులను సైతం జారీ చేయటందారుణమని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిఐటీఈ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్.కరీముల్లా, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, అంగన్వాడి యూనియన్ నేతలు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది సిఐటియు నేతల పర్యవేక్షణలో ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా చట్టం ప్రతులను మొవ్వ సెంటర్లో ప్రధాన రహదారిపై సిబ్బంది నినాదాలు చేస్తూతగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం అనంతాయిపేట, పొట్లేలు గుంటాయి పేట గ్రామాల్లో శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రోగ్రామ్ను నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కృష్ణ ప్రసాద్ జనసేన నాయకులతో కలిసి ప్రారంభించారు. భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను వారికి వివరించి రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హామీలను అమలు పరుస్తారని కాగిత వారికి చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతన లక్ష్మీనరసింహస్వామి, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, గోపి నాగబాబు, సర్పంచి ఎండి రఫీ, ఎన్ ఏ బేగ్, కట్ట మునేశ్వర్ రావు,బొర్రా శ్రీను,శయన సోమయ్య, బాసం శెట్టి శ్రీను,సిరివెళ్ల శ్రీను,వాకా శ్రీను,పోతుల రాము, కాట్రేడ్డి నాగమురళి,బత్తిన రామ కృష్ణ, పులేటి ఉమా, కటికలనాగమల్లేశ్వరరావు,అంబటి అయ్యప్ప,సమిట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల లాభసాటికే 'ఆయిల్ పామ్ సేద్యం'

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం లాభసాటిగా లేనందున రైతులు ఆయిల్ పామ్ సేద్యం చేపట్టి బహుళ ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు జ్యోతి అన్నారు. శనివారం వీరంకిలాకు లో 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో సేద్యం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంటనూనె విషయం లో మన దేశం స్వయం సంవృధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పంట ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని అందుకుగాను ఈ ప్రాంతంలో పమిడిముక్కల, మొవ్వ, మోపిదేవి మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు.ఐదు సంవత్సరాల పరిమిత గల ఈ పంటలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు.సంస్థ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు కు ప్రభుత్వం మొక్కలు సరఫరా తో పాటు వివిధ దశల్లో రాయితీలు ఇస్తుందని తెలిపారు.ఈ ప్రాంతంలో రైతులకు అందుబాటులో ఉండుటకు తమ కార్యాలయాన్ని వీరంకిలాకు లో ప్రారంభించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు చంద్రబాబు,నాగ శ్రీదేవి ,కీర్తి క్లస్టర్ సూపర్వైజర్లుగా వెంకట రమణ శ్రీనివాస రావు పలువురు రైతులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం విడుదల చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : 2023 సంవత్సరంలో డిసెంబర్ నెల మొదటి వారంలో సంభవించిన మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నెల రోజులు దాటినా ఇంతవరకు నయా పైసా నష్టపరిహారం ప్రభుత్వం అందించకపోవటంపైకౌలు రైతు సంఘం తీవ్ర ఆందోళనవ్యక్తం చేసింది.. కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శనివారం విలేకరులతో మాట్లాడుతూతుఫాను సంభవించి అనంతరం నష్టపోయిన రైతుల వివరాలు మండల వ్యవసాయ అధికారులు నివేదికలు అందించి నెల రోజులైనా గాని ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం మంజూరు చేయకపోవడంపట్ల తమది రైతు ప్రభుత్వం చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులకు రైతుల పట్ల గల సవతి తల్లి ప్రేమ కనబడుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల, కౌలు రైతుల పరిస్థితిపై దృష్టి సారించిసంక్రాంతిపండుగ నాటికైనాపంట నష్టపరిహారం ప్రకటించటంతోపాటు అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు, కౌలు రైతులకు పంట నష్టపరిహారాలు విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

65 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదసనగల్లు హెల్త్ సబ్ సెంటర్ లో శనివారం నిర్వహించిన వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమంలో 65 మందికి పైగా రోగులకు బిపి, షుగర్ బలురకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ పరీక్షలనుమొవ్వ పి. హెచ్. సి. వైద్యాధికారి డాక్టర్ ఎం. వేదరాజ్ నిర్వహించగా ఆయనకు ఏఎన్ఎం అయ్యంకి జ్యోతి, సిహెచ్ఓ గంద్రపుస్వీటీ, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, 104 డీఈవో కైలాకోమలి, ఆశావర్కర్స్ పలువురు సహకరించారు. పంచాయతీ పరిధిలోని ప్రధాన గ్రామాలు శివారు గ్రామాల నుంచి రోగులు హాజరయ్యారు.

యువత భవిష్యత్తుకు బంగారు బాట

విశాలాంధ్ర-అవనిగడ్డ : తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన పథకాలపై హర్షాతిరేకలు వెల్లువిరుస్తున్నాయని తెలుగుదేశవం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షురిటీ భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు యువతకు వద్దని సూచించారు. శనివారం 7 వ వార్డులో జిల్లా పరిషత్ హై స్కూల్ పరిసర ప్రాంతాల్లో బాబు షురీటి భవిష్యత్ గ్యారింటీ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి మిని మానిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. వీటి వల్ల ఏ గృహంలో ఎంత మందికి ఏ విధంగా లబ్ధిపొందేది వివరించారు. మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసిన సమస్యలే కనిపిస్తున్నాయని అభివృద్ధి అన్నది ఈ ప్రభుత్వం ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు లుక్కా పిచ్చయ్య, లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ యాసం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీను, ఆది, అశ్వరావుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు లతో పాటు పెద్ద ఎత్తున టిడిపి ,జనసేన పార్టీల నేతలు, అభిమానులు పాల్గోన్నారు.

వరుస దొంగతనాలతో ప్రజల బెంబేలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : వరుస దొంగతనాలతో బందరు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం చందమామ స్టూడియోలో దొంగలు పడి కెమెరాలు, నగదు ఎత్తుకు వెళ్ళిన విషయం మరువక ముందే ఈరోజు స్థానిక రాజుపేటలో శుక్రవారం పట్టపగలు భారీ చోరీ జరిగింది. రూ.5 లక్షలతో పాటు 100 కాసుల బంగారం అపహరణకు గురైంది. ఇనగుదురుపేట పోలీసు చేసిన పరిధిలో రాజుపేటకు చెందిన ధాన్యం, బియ్యం వ్యాపారి పద్మనాభుని చిననాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం ఇంటికి తాళాలు వేసి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు, తిరిగి రాత్రి ఇంటికి వచ్చి చూడగా, ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లోని బీరువా పగులగొట్టినట్టు ఉండటంతో చిననాగేశ్వరరావు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుభకార్యం ఉండటంతో బ్యాంక్ లాకరులో ఉన్న నగలను ఇటీవలే ఇంటికి తీసుకొచ్చినట్లు చెబుతున్నారు ఘటనా స్థలాన్ని ఇనగుదురుపేట సీఐ ఉమామహేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పరిశీలించారు. ఎంతమేర నగలు, నగదు దొంగతనం జరిగిందనే. అంశంపై వివరాలు సేకరిస్తున్నామని, వేలిముద్రలు సేకరిస్తున్నామని సీఐ తెలిపారు.

గ్రామపాలన కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గ్రామ పాలన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లను, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక శనివారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని వానపాముల సచివాలయాల పరిధిలో జమీదిన్నకుర్రు, రావులపాడు, కొర్నిపాడు, గ్రామాలు ఉండటం విశేషం. వివిధ రకాల పింఛన్లు మండలంలోని లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్, తహసిల్దార్ వి నాగభూషణం, అధికారులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాతల ధాతృత్వం వెలకట్టలేనిది : బండారు

విశాలాంధ్ర-పెడన : దాతల దాతృత్వం వెలకట్టలేనిదని ఆల్ ఇండియా వీవర్స్ జాతీయ అధ్యక్షులు బండారు. ఆనంద ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పెడన పట్టణంలోబొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమం నేడు 38వ రోజు న ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బండారు. ఆనంద్ ప్రసాద్ ఆర్థికసౌజన్యంతో కళాశాల విద్యార్థులకి శనివారం మధ్యాహ్న భోజన వసతి కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కాలెపు సూరిబాబు, ఆకురాతి జనార్ధన్, తాళ్ల బాలాజీ ,బళ్ల సాంబశివరావు,కడి శంకర్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాల భర్తీ

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కృష్ణాజిల్లా అంగన్వాడి పోషణ కింద కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ నియామకాలు కోసం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కృష్ణాజిల్లా మహిళా శిశు అభివృద్ధి మరియు సాధికారిక అధికారిణి సువర్ణ తెలిపారు. అంగన్వాడి కోఆర్డినేటర్ కింద మొత్తం 8 పోస్టులకు గాను ఐదు పోస్టులు పూర్తి అయినాయని, మిగిలిన మూడింటిలో ఓసి, బి సి- ఏ, మరియు ఎస్టి మహిళలకు ఒక్కొక్క పోస్టు కేటాయించడం జరిగిందని, ఈ పోస్టులు ఒక సంవత్సరం నకు గాను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించబడతాయని డిగ్రీ పూర్తీ అయ్యి మంచి రాత నైపుణ్యం కలిగి, సాఫ్ట్వేర్ స్కిల్స్ నందు రెండు సంవత్సరాల అనుభవం ఉన్నవారు ఈ పోస్టులకు అర్హులని, అర్హత కలిగిన వారు ఈనెల 17వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు మహిళా శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి కార్యాలయం కానూరు కృష్ణాజిల్లా వారిని సంప్రదించగలరని అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారంలను ఏదైనా గెజిటెడ్ ఆఫీసర్ చే అటెస్టేషన్ చేయించి ది 17 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మహిళా శిశు మరియు సాధికార అధికారిణి కార్యాలయం, డోర్ నెంబర్- 1, ఉమా శంకర్ నగర్, అకాడమీ రోడ్డు 93-6 నంబరు లైన్, కానూరు వారికి అందజేయాలన్నారు. ఈ పోస్టులకు కృష్ణా జిల్లాకు చెందిన వారు మాత్రమే అర్హులని, అభ్యర్థుల వయస్సు 21 నుండి 42 సంవత్సరాల మధ్యలో ఉండవలెనని, జీతం నెలకు 20వేల రూపాయలు ఉంటుందని అన్నారు.

శకుంతలమ్మ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-అవనిగడ్డ : సామర్ల శ్రీనివాసరావు సతీమణి శకుంతలమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సంతమార్కెట్ రోడ్డులో నివసిస్తున్న సామర్ల శ్రీనివాసరావు భార్య సామర్ల శకుంతలమ్మ (65) అనారోగ్యంతో శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. మృత్యు వార్త తెలుసుకుని హుటాహుటీనా శ్రీనివాసరావు గృహానికి వెళ్ళి శకుంతలమ్మ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన శకుంతలమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-అవనిగడ్డ : సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. శనివారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 4 నుండి 6 వ తేది వరకు రాష్ట్ర స్థాయి అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలలో పి.వి.ఆర్ గవర్నమెంట్ హై స్కూల్ ఒంగోలులో జరిగిన గేమ్స్‌లో ఇంటర్ మిడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కొప్పనాతి రిషిత అద్భుతమైన ప్రదర్శన కనబరచి జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక అయ్యిందన్నారు. ఈ సందర్భంగా రిషిత ని దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.వి. నాగేశ్వరరావు లు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

హుండీ ఆదాయం రూ.1.54 లక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవస్థాన హుండీలను ఆలయ అధికారుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. శనివారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవస్థానం (శివాలయం)లోని హుండీలను లెక్కింపు నిర్వహించగా 10 నెలల కాలానికి లక్ష యాభైనాలుగు వేల నూట రెండు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి కె శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ఎం రామారావు, గార్లపాటి గోపి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. గతంలో సంవత్సరానికి గానూ 1,54,682 రూపాయలు ఆదాయం రాగా 10 నెలలకుగ ఆనూ 1,54,102 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యం హర్షం

విశాలాంధ్ర-అవనిగడ్డ : రానున్న లోక్ సభ ఎన్నికల్లో బిసిలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల బిసి నేత రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. అవనిగడ్డ మత్స్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి వరకు పార్టీమెంటు గుమ్మం ఎరుగని బిసిలకు సీట్లు కేటాయించి ఎన్నికకు అవసరం అయిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంటులో ప్రవేశం లేని అగ్నికుల క్షత్రియ (మత్స్యకారులు)లకు ఒక సీటు కేటాయించడంతో పాటు అసెంబ్లీ సీటులో కూడా జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యం ఇచ్చి అధిక సీట్లు కేటాయించి బిసిలకు సమాజిక న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు కర్రి కృష్ణమూర్తి, లంకె శ్రీనివాస ప్రసాద్‌లు పాల్గోన్నారు.

110 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో శనివారం సాయంత్రం షుగర్ సమస్యలపై నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 110 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని ఆ వైద్యశాల పిఆర్ఓ కె పవన్ వెల్లడి చేశారు. ఆ వైద్యాలయం షుగర్ వైద్య నిపుణురాలు డాక్టర్ డివి రమణకుమారి ఆధ్వర్యంలో కూచిపూడి ,పెదపూడి, బార్లపూడి ,పెనుముత్స, మొవ్వ, పెదసనగల్లు భట్ల పెనుమర్రు తదితర ప్రాంతాల నుంచి రోగులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికిషుగర్ పరీక్షలు, మూడు నెలల షుగర్ పరీక్ష, కాళ్ల నరాలలో రక్తప్రసరణ తెలిపే పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆవైద్యాలయ ఏ.వో. జొన్నలగడ్డ హనుమకుమార్ పర్యవేక్షించగా సాంకేతిక నిపుణులు, సిబ్బంది సహకరించారు.

మార్కులిస్ట్ పోయింది

చాట్రగడ్డ అమ్ములు తండ్రి పెద్దముసలయ్య అను నేను ఘంటశాల మండలం ఘంటశాల పాలెం గ్రామ నివాసిని. నేను నర్సింగ్ మొదటి సంవత్సరం మార్కుల లిస్ట్ జిరాక్స్ నిమిత్తం ఘంటశాలపాలెం నుంచి ఘంటశాల ఆటోలో వెళ్ళి జిరాక్స్ షాపుకు వెళ్ళి చూడగా నర్సింగ్ మార్కు లిస్ట్ కనబడలేదు మార్గ మధ్యంలో ఎక్కడో పడిపోయింది. ఆ సర్టిఫికెట్ నాకెంతో అవసరము. కావున దయవుంచి నా మార్కులిస్ట్ దొరికిన వారు నా నెంబర్ 9885956993 కు ఫోన్ చేయగలరు.

చాట్రగడ్డ అమ్ములు
98859 56993

విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండలంలోని గుడ్లవల్లేరు ఎస్ ఆర్ జి ఇ సి కళాశాల మరియు అంగలూరు జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గుడ్లవల్లేరు మండల రెవెన్యూ అధికారులు ఎస్ వి ఈ ఈ పి (సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ప్రోగ్రాం మరియు ఇ ఎల్ సి (ఎలక్టోరల్ లిటరసీ క్లబ్) అను అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడివాడ ఆర్డీవో పద్మావతి మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు ఎన్నికల హక్కులపై అవగాహన కల్పించడానికి మరియు వారికి నమోదు మరియు ఓటింగ్ యొక్క ఎన్నికల ప్రక్రియతో పరిచయం చేయడానికి మరియు ప్రయోగాత్మక అనుభవం ద్వారా నిమగ్నం చేయడానికి, విద్యార్థులకు ఓటరు విద్యను, ఓటింగ్ అవగాహనను వ్యాప్తి చేయడం మరియు విద్యార్థులను ఓటర్లుగా సిద్ధం చేయడానికి మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని వారికి అందించడానికి ఈ కార్యక్రమం ఒక వేదిక లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక ఓటింగ్ బూత్ లను నిర్వహించి, వి వి ప్యాట్, ఈ వి ఏం లను ఏర్పాటుచేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల తహశీల్దార్ రెహ్మాన్ మస్తానా, గుడివాడ తహశీల్దార్ ఆంజనేయులు,ఎస్ ఆర్ జి ఇ సి ప్రిన్సిపల్ బి. కరుణకుమార్,వైస్ ప్రిన్సిపాల్ కోదండరాం,హెచ్ ఎం వెంకటేశ్వరరావు,ఆర్ ఐ ,వీఆర్వో,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల ఆకలి కేకలు వినబడటం లేదా!

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : అతి తక్కువ వేతనాలతో అలమటిస్తూ పారిశుధ్య పనులను చేస్తూ ప్రజారో గ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ కార్మికులు మాతా శిశు పోషణ వైద్య విద్య లను నిర్వహిస్తున్న అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని వేడుకుంటూ సమ్మె రూపంలో పెడుతున్న ఆకలి కేకలు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినబడుట లేదా అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏఐటీయుసి నాయకులు సిహెచ్ కోటేశ్వరరావు ముఖ్యమంత్రి సూటి ప్రశ్న వేశారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో కృష్ణ గోదావరి లు కలసిన పవిత్ర సంగమం వద్ద మున్సిపల్ కార్మికులతో కలసి శనివారం నిర్వహించిన జలదీక్ష ఉద్యమంలో పాల్గొని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో మున్సిపల్ కార్మికులు అంగన్వాడీలు అర్ధాకలితో అలమటిస్తూ ఆకాశాన్నంటిన నిత్యవసర వస్తువుల ధరలతో అలమటిస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పులు ప్రభుత్వాలు చేసిన చట్టాల పరిధిలోనే నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఈ కార్మికులందరినీ బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో సంవత్సరాల తరబడి జాప్యం చేస్తూ ఈ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఎన్నికల అప్పుడు వాగ్దానాలు చేస్తూ ప్రణాళికలలో పేర్కొంటూ అధికారంలోకి వచ్చిన తరువాత తెప్ప తగలేసిన విధంగా వ్యవహరించటం పాలకులకు పరిపాటిగా మారిందని తప్పనిసరి ఈ పరిస్థితుల్లో సమ్మెకు దిగినా ప్రభుత్వాలకు ఏమాత్రం కదలిక లేకపోవడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు ఉద్యమాన్ని మరింత ఉధృతపరచి పాలకుల మెడలు వంచక తప్పదని అన్నారు. ఈ జల దీక్ష ఉద్యమంలో మునిసిపల్ కార్మికులు మహిళలు పురుషులు, విధులలో నిత్యం వినియోగించే చీపురు బొచ్చెలు ఒక చేత్తో యూనియన్ పతాకాలను మరో చేత్తో పట్టుకొని పెద్ద పెట్టు నినాదాలతో మోకాళ్ళలోతు కృష్ణా నదిలో దిగి గంటకు పైగా జల దీక్షను నిర్వహించారు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి మధుసూదన్ రావు టి సుబ్బారావు టి నరసింహారావు విజయ్ కుమార్ టి దుర్గారావు జ్యోతి తిరుపతిరావు శ్రీరాం దుర్గ టీ నాగమణి లాలమ్మ తదితరులు నాయకత్వం వహించారు ఏఐటీయూసీ నాయకులు గొల్లపూడి ప్రసాద్ బసవయ్య తదితరులు సంఘీభావాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు ముందుగా సాంబశివరం నుండి ఏఐటీయూసీ బ్యానర్లు పతాకాలను చేతబట్టి ప్రదర్శనగా కృష్ణా నది పవిత్ర సంగమం వద్దకు చేరుకున్ననంతరం జల దీక్ష ఉద్యమాన్ని నిర్వహించారు.

అర్హతే ప్రాధాన్యంగా పింఛన్లు : మొండితోక

విశాలాంధ్ర-వీరులపాడు: లంచాలకు తావులేకుండా,ఎవరి సిఫార్సులతో పనిలేకుండా అర్హతే ప్రామాణికంగా వైసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా పింఛన్లు ఇస్తుందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహనరావు పేర్కొన్నారు. కొత్తగా పింఛన్లు మంజూరు అయిన లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న కార్యక్రమాన్ని మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలు నందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జగన్ మోహన రావు మండల స్థాయిలో వైయస్ఆర్ పెన్షన్ కానుకలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వ తాతలకు అండగా జగనన్న ప్రభుత్వం సామాజిక పింఛన్ రూ.3 వేలకు పెంచారని, వీరులపాడు మండలంలో అన్ని రకాల పెన్షన్ల లబ్ధిదారులు 8876 మంది ఉండగా నూతనంగా 148 పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీ కోటేరు లక్ష్మి,మండల కన్వీనర్ ఏ.రమేష్ బాబు,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీడీఓ అరుందతి దేవి, గ్రామ సర్పంచ్ రమావత్ కోటి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికునిపై దాడి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీ కార్మికునిపై దాడి జరిగిన సంఘటన విస్సన్నపేటలో జరిగింది. కుక్కదపు నారాయణ అనే వికలాంగుడు స్థానిక పంచాయతీలో వీధి దీపాలు వెలిగించే కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన తుడుం ఎలీషా స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో అడ్డగించి, దాడిచేసి కొట్టాడు. వీధి దీపాల మరమ్మత్తులకు ఉపయోగించే నిచ్చెన తన సొంత అవసరాలకు ఇవ్వలేదని, తన ఇంట్లో విద్యుత్ మరమ్మత్తులు చేయలేదనే స్వల్ప కారణాలతో తనను కొట్టినట్లు నారాయణ వాపోయారు. జరిగిన ఘటనపై నారాయణ పంచాయతీ అధికారులు, సర్పంచి, పాలకవర్గానికి తెలియజేసి, వారి సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన సమాచారం తెలుసుకున్న పంచాయతీ కార్మికులు ఈ ఘటనను ఖండించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

విశాలాంధ్ర-ఏ కొండూరు : దేశ ఆర్థిక ప్రగతికి పునాది అయినా వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని దేశానికి వెన్నుముక రైతే రాజని ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్నారని రైతులను కౌలు రైతులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సదస్సు ఏ కొండూరు మండలం చీమలపాడులో ఎస్ వి ఎస్ పిచ్చయ్య రావు గారి మ్యాంగో మార్కెట్లో శనివారం మేకల డేవిడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో దోనేపూడి శంకర్ పాల్గొని మాట్లాడుతూ పేదల చేతుల్లో భూమి ఉండాలని ఆ భూమి కొరకు భూ అక్రమణ ఉద్యమాలు చేపట్టాలని తిరువూరు నియోజకవర్గంలో విస్తారమైన అటవీ భూములు సాగుకు అనుకూలమైన బంజరభూములు ఉన్నాయని భూములు సాధించుకొనుటకు ఎర్రజెండా చేత పట్టి ఉద్యమాలు చేపట్టాలని అందుకు వ్యవసాయ కూలీలు భూమిలేని నిరుపేదలు సమాయత్తం కావాలని ఆయన అన్నారు. పేదవాడి చేతిలో భూమి ఉంటే వారి కుటుంబ జీవన పరిస్థితి మెరుగవుతుందని తద్వారా పిల్లల్ని సక్రమ పద్ధతులు చదివించుకోవాలన్నా మంచి ఆహారం తినాలన్నా భూమి వారి చేతుల్లో ఉండాలని భూమి దక్కాలంటే పోరాటం తప్పదని అప్పుడే పేదల చేతుల్లోకి భూములు వస్తాయని అయ్యా బాబు అని అడుక్కుంటే ఇచ్చేవారు ఎవరూ లేరని పోరాటాల ద్వారానే భూమి పేదల చేతుల్లోకి వస్తుందని అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాపంచల జమలయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం రైతు కౌలు రైతు దారి చట్టం అమలు చేసి కౌలు రైతులకు కార్డులు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ యజమానుల దగ్గర నుంచి కౌలు ముందే చెల్లించి భూమి తీసుకుని పంటలు పండిస్తే వాటిని కొనేనాథుడు లేక అప్పుల పాలు అవుతున్నారని అప్పు తీర్చే దారి లేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఈ ఆత్మ హత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆత్మహత్యలు జరక్కుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నివారించాలని పంటలు పండించిన నష్టపోయిన రైతులకు బ్యాంకు రుణాలు రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని భూ యజమానితో సంబంధం లేకుండా పంట నష్టాన్ని కౌలు రైతులకు ఇవ్వాలని రైతులు బాగుంటేనే దేశ క్షేమమని అటువంటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకులు విస్మరిస్తే భవిష్యత్తు ఉండదని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అల్లాడుతూ ఉంటే మరో ప్రక్క దళారీలు రైతుల వద్ద మిల్లర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి సమయానికి డబ్బులు ఇవ్వకపోతే ఏ అధికారికి చెప్పుకున్న ఫలితం లేకుండా పోతుందని దళారీ వ్యవస్థను రూపుమాపాలని రైతు కౌలు రైతులను పాలకుల ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సదస్సులో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మల్నీడు ఎలమందరావు సీనియర్ రైతు సంఘ నాయకులు తూము కృష్ణయ్య దాడి ఆదినారాయణ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ ఎస్కే నాగుల్ మీరా. చిలుకూరు వెంకటేశ్వరరావు మేకల కుమారి తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పొన్నం సాంబశివరావు నృసింహాద్రి వనమాలి సూరిశెట్టి కృష్ణయ్య. అధిక సంఖ్యలో రైతులు కౌలు రైతులు ఈ సదస్సులోపాల్గొన్నారు

ఈఎస్ఐ 2024 టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ది ఇఎస్ఐ డిస్పెన్సరీ స్టాఫ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 2024 నూతన సంవత్సర కేబుల్ క్యాలెండర్ ఆవిష్కృతమైంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎపి ఎన్జీవో అసోసియేషన్ వెస్ట్ కృష్ణా అధ్యక్షులు, జిల్లా జెఎసి చైర్మన్ ఎ విద్యాసాగర్, సొసైటీ అధ్యక్షులు నాళం మురళీకృష్ణ, కార్యదర్శి శ్రీనివాస్, డైరెక్టర్స్ పి జయకుమార్, సత్యనారాయణరెడ్డి, చలపతిరావు తదితరులు హాజరయ్యారు.

11న తుర్లపాటి కుటుంబరావు వర్ధంతి సభ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోల వరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, కృష్ణ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ గురువారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై పద్మశ్రీ డాక్టర్ తుర్లపాటి కుటుంబరావు వర్ధంతి సభ జరుగుతుందని చింతకాయల చిట్టిబాబు తెలిపారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణువర్ధన్, గద్దె రామ్మోహన్ లు, సిపిఎం నాయకులు సిహెచ్ బాబురావు, గోళ్ళ నారాయణరావు, అంబటి మధు మోహనకృష్ణ, డాక్టర్ కె వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆపదలో ఉన్న, అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టులను ఆదుకునేందుకు ఒక ప్రణాళికలను రూపొందించి, ఆర్థిక చేయూతను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఎపియూడబ్ల్యూజె) కృషి చేస్తుందని యూనియన్ నాయకులు ఉద్ఘాటించారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన యూనియన్ మాజీ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కొండా రాజేశ్వరరావు, సామ్నా నగర ఉపాధ్యక్షుడు జనజ్వాల ఎడిటర్ డి.భాను ప్రసాద్‌ల సంతాప సభలో యూనియన్ నాయకులు ప్రసంగిం చారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో గుండెపోటుతో మరణించిన రాజేశ్వరరావు, భాను ప్రసాద్ ల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించడంలో యూనియన్ తమవంతు కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో జర్నలిస్టులకు కష్టకాలంలో ఆర్థిక చేయూతను ఇచ్చేందుకు యూనియన్ కూడా తమ సహకారాన్ని అందజేస్తుందని తెలిపారు. రాజేశ్వరరావు, భాను ప్రసాదుల మృతికి సంతాపాన్ని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిటీ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్ రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు ఎ.జయప్రకాష్ మాట్లాడుతూ కొండా రాజేశ్వరరావు నిబద్ధతగల జర్నలిస్టే కాకుండా ఒక మంచి కవి, న్యాయవాది, సోషల్ మీడియాలో యాక్టివిస్ట్‌గా క్రియాశీలకంగా పనిచేశారని కొనియాడారు. భాను ప్రసాద్ వినియ, విధేయతలతో సామ్నా కార్యక్రమాలలో పాల్గొనేవారని అన్నారు. వీరి మృతి యూనియన్ కు తీరని లోటు అని వక్తలు నివాళులు అర్పించారు. తొలుత రాజేశ్వరరావు, భాను ప్రసాద్ చిత్రపటాలకు యూనియన్ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వేదికపై ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు,సామ్నా నగర కార్యదర్శి శానంపూడి గంగరాజు,భాను ప్రసాద్ తండ్రి దుబాసి.శ్రీనివాస్ ఆశీనులయ్యారు.

మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కొరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు), (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో భాగంగా కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వర రావు, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ విచ్చేసి కార్మికులతో సమ్మె విరమించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని చెప్పారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు జూనెబోయిన శ్రీనివాసరావు, ఆంబోజి శివాజి, పోతుపాక వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు, అలవెన్స్ ఇవ్వాలని, డ్రైవర్లకు 18,500 ఇవ్వాలని, మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గాడ్యూటీ సగం జీతం, పెన్షన్ ఇవ్వాలని, సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని, విలీన పంచాయతీలలో కరోనా, వరదలు, విపత్తుల సందర్భంగా కొత్తగా తీసుకున్న కార్మికులకు జీతాలు, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు కోటా కృష్ణ, రామ్ ప్రసాద్, రావెళ్ళ శేషు మున్సిపల్ వర్కర్స్ ఎలకమ్మ, మార్తమ్మ, సమాధానం, వి భాస్కర్, వి వెంకట్ నారాయణ, ప్రసాద్, వాసు, తిరుపతమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న భవానీ దీక్షల విరమణలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి పై వెలసిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఐదు రోజుల పాటు జరిగే భవానీ దీక్షల విరమణలు నేటితో ముగియనున్నాయి. చివరి రోజుల ఉత్సవాలకు భవానీలు భారీగా తరలివచ్చే అకాశా ఉందని ఆలయ అధికారులు తెలియజేశారు. మరో రెండు రోజుల పాటు కూడా భవానీ దీక్షధారులు ఇరుముడులను సమర్పించేందుకు వస్తారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీకి తకట్టుగా ఏర్పాట్లు చేశారు. మొదటి నాలుగు రోజుల్లో దాదాపు 5లక్షల మంది భవానీలు అమ్మవారిని దర్శించుకుని దీక్ష విరమణలు చేశారు. తెల్లవారుజామునుండే క్యూలైన్‌లో భవానీ దీక్షధారులు బారాలు తీరారు. చివరి రోజు దాదాపు 2లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భవానీ దీక్ష విరమణలు విజయంతం చేసేందుకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తున్నాయని ఆలయ ఈఓవో కేఎస్.రామారావు అన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన హోమగుండలు వద్ద ఇరుముడులు సమర్పిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోస్తు నిర్వహిస్తున్నారు.

విశ్వజనీన సంస్కృతి ఏదీలేదు : రాఘవులు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): విశ్వజనీనమైన సంస్కృతి ఏదీ లేదనీ, సంస్కృతి అనేది ఆయా ప్రాంతాలకు పరిమితమైన విషయమని సీపీఐఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం దేశమంతా ఒకే సంస్కృతి అనే వాదాన్ని ప్రచారంలోకి తెస్తున్నారన్నారు. జానపద వాంగ్మయంలోని కళలను కులీనులు తమ స్వంతం చేసుకుని, సామాన్యులను తక్కువ చూపు చూస్తున్నారన్నారు. సంస్కృతిని వ్యాపారాత్మకం చేయడం ఎక్కువైందన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్య వేదికపై ప్రజాశక్తి బుక్ హౌస్ వారి ప్రచురణలు 'ప్రజా సంస్కృతి', 'ప్రపంచీకరణ - స్వేచ్ఛ కుదింపు' పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. జనవిజ్ఞానవేదిక వారి పాటల సీడీని కూడా సభలో గుమ్మ సాంబశివరావు ఆవిష్కరించి మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియలో పాటకు వెంటనే మంచి స్పందన వస్తుందని, తెలంగాణ ఉద్యమంలో కూడా పాట ప్రభావితం చేసిందని గుర్తు చేశారు. సభకు ప్రజాశక్తి బుక్ హౌస్ సంపాదకులు ఎస్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. సాహితీ ప్రవంతి రాష్ట్ర కార్యదర్శి సత్యరంజన్ పుస్తకాలను పరిచయం చేశారు. ప్రజాసంస్కృతి అనే మాట వివాదాస్పదమవుతున్న ఈ కాలంలో ఏది నిజమైన ప్రజాసంస్కృతో అర్థం చేసుకునేందుకు ఈఎంఎస్ పుస్తకం ఉపయోగపడతుందన్నారు. పుస్తకమహోత్సవ సంఘం గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీ, అధ్యక్షులు మనోహర్ నాయకుడు, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావులు, జననాట్యమండలి గేయరచయిత దేవేందర్ సభలో పాల్గొన్నారు. ప్రజాశక్తి బుక్ హౌస్ ప్రతినిధి కె.లక్ష్మయ్య సభకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బుడ్డిగ జమిందార్, వెన్న వల్లభరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, గోళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకే

'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'

విశాలాంధ్ర- కంచికచర్ల:వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా గ్రామగ్రామానికీ మోదీ గ్యారెంటీ గాడీ వ్యవసాయ డ్రోన్లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ. కంచికచర్లలో వికసిత్ భారత్ సంకల్పవికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాల సాధన ద్వారా అన్ని రంగాల్లోనూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, భారత్‌ను విశ్వగురుగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మార్కెటింగ్ యార్డు ప్రాంగణంలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకతతో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధానమంత్రి విశేష కృషిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా నవంబర్ 15 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, నితిన్ గడ్కరీ, బిజెపి వల్లనే విజయవాడ పార్లమెంట్ నియోజక వర్గాన్ని తాను ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరవేయడంలో గ్రామ, వార్డు వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పీఎం ఆయుష్మాన్ భారత్, డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా లభిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) స్టేట్ ప్రోగ్రామింగ్ మేనేజర్ డా. డి.వెంకట రవికిరణ్, ఎన్‌హెచ్‌ఎం సీపీవో గణపతిరావు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. టి.రమేష్, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబు, ఎంపీపీ షేక్ మాలక్ బషీర్, జెడ్‌పీటీసీ వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, డీపీవో జయచంద్ర గాంధీ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. జె.సుమన్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

బి.ఫార్మసీ అభ్యసనం సులభం

విశాలాంధ్ర-విజయవాడ : సాంకేతిక పరిజ్ఞానంలో నిరంతరం వస్తున్న నూతన ఆవిష్కరణలు ప్రతిరంగంలోనూ ప్రవేశిస్తున్నాయి. విద్య, వైద్యం, నిర్మాణ రంగం, తయారీరంగం వంటి వాటితోపాటు వైద్య విద్యకు అనుబంధంగా ఉన్న బి. ఫార్మసీ విద్యార్థులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా ఈ రంగంలో ఇప్పటివరకు ప్రొఫెసర్లు విద్యార్థులకు బోధించే పాఠాలు బ్లాక్ బోర్డుపై చిత్రాలు వేయడం ద్వారా విద్యార్థులు నేర్చుకునేవారు. కానీ త్రీ డి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు పెరిగాయి. ఫార్మా రంగంలో జరుగుతున్న పరిశోధనలు, ఎదురవుతున్న సవాళ్ళు అనే అంశంపై రాజమండ్రిలో రెండు రోజులపాటు జరుగుతున్న ఒక సదస్సులో పిసిఐ జాతీయ అధ్యక్షులు ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించిన జీవీహెచ్ ప్రసాద్ కి డాక్టర్ మోంటు ఎం. పటేల్ చేతుల మీదుగా శనివారం అపూర్వ గౌరవం లభించింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఒక సరికొత్త విధానాన్ని ఆవిష్కరించడం భారతీయ ఫార్మా రంగ అభివృద్ధికి ఒక గొప్ప అవకాశమన్నారు. ఏ రంగంలోనైనా ప్రతిభ కలిగిన వ్యక్తులను గౌరవించడం సమాజం బాధ్యతని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని తమ కార్యాలయంలో ఈ సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శన ఇవ్వాలని ఆహ్వానించారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-గంపలగూడెం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన విధంగా ఎప్పటి వరకు నెలకు 2750 రూపాయలు పెన్షన్ అందజేయుచుండగా జనవరిలో 3000 రూపాయలు అందజేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో గంపలగూడెం మండలం ప్రభుత్వ సామాజిక పింఛన్ల జనవరి నెల కు సంబంధించి మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం నాడు పంపిణీ చేశారు. కాగా మొత్తము మండలమునకు పాత పింఛన్లు 11608 కొనసాగుతున్నవి నూతనముగా మంజూరు కాబడిన 139 పింఛన్లు కలుపుకుని మొత్తం 11747 పింఛన్లు కు గాను మూడు కోట్ల 47 లక్షల 63 వేల రూపాయలు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు పెన్షన్ దారులకు ఒకరికి 3000 రూపాయలు చొప్పున పంపిణీ గావించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోట .శామ్యూల్, ఎంపీపీ గోగులమూడి. శ్రీలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గోగులమూడి. చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు త్వరలోనే ఆర్థిక బకాయిల చెల్లింపు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఎఫ్ ఇతర ఆర్థికపరమైన బకాయిలను సత్వరమే చెల్లించటానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారని డెమోక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను పేర్కొన్నారు. విజయవాడలోని విద్యా శాఖ మంత్రి కార్యాలయంలో డెమొక్రటిక్ పిఆర్టియు రూపొందించిన నూతన సంవత్సర డైరీని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింప చేశామన్నారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ పిఎఫ్ ,ఏపీ.జిఎల్ఐ. బకాయిలు వెంటనే చెల్లించాలని. పిజిటిలకు పూర్తిస్థాయి స్కేలుతో పదోన్నతులు కల్పించాలని. సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్ కల్పించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు నేతలు జ్ఞానేశ్వర్ రావు,ఎం.వి.నాగేంద్రరావు, ఎస్ జోజయ్య. రాజేష్. ఈ వెంకటరెడ్డి. నాయక్. వెలగలేరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ట్రాన్స్ జెండర్ ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావటంతో పాటు తద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పారిసిపేషన్(స్వీప్) కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శనివారం ట్రాన్స్ జెండర్లుతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెంటర్లును ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు ద్వారానే సాధ్యపడుతుందని, 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు, వలెంటీర్ హెల్త్ సర్వీసెస్ రీజనల్ కో-ఆర్డినేటర్ అపర్ణ కృష్ణా జిల్లా కో-ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Vaddella Vani D/o. Vaddella Ranga Rao, (Old name) resident of D. No. 32-13-14, Sivalayam Street, Moghalarajpuram, Bhaskar Bhavan, Vijayawada, NTR District. A.P. I have changed my name from **Ponakala Sri Vani W/o Ponakala Venkata Rao** (New name) Henceforth I am being called as **Ponakala Sri Vani** for all practical purposes.

అవనిగడ్డలో జనసేన జెండా ఎగరేస్తాం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం అంగరంగ వైభవంగా నిర్వహించగా పలువురు జనసేన పార్టీ నేతలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తాం అన్నారు. 4 రోజుల క్రితం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) జనసేన పార్టీలో చేరగా అవనిగడ్డ నియోజకవర్గానికి పార్టీలో చేరిన అనంతరం మొదటి సారిగా విచ్చేస్తున్న తరుణంలో జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ జీలగలగండి వద్దకు భారీగా 100 కార్లుకు పైగా, పలు ద్విచక్ర వాహనాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి మాజేరు, లక్ష్మీపురం, చల్లపల్లి, మోపిదేవి మండలాల మీదుగా అవనిగడ్డలోని గర్ల్స్ హై స్కూల్ వరకు తరలివచ్చి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదివాడ వెంకట కృష్ణ మాట్లాడుతూ చిన్నతనంలోనే రాజకీయాల్లోనికి ప్రవేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశానని, గతంలో పని చేసిన రాజకీయ పార్టీలు నా అవసరాన్ని వాడుకున్నాయి తప్పా నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు సరైన న్యాయం చేయలేదని వైసిపి పార్టీని వదిలి పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలకు ఆకర్షితుడినై ఆయన సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ మరియు నాదెళ్ళ మనోహర్ సూచనల మేరకు పనిచేస్తూ నియోజకవర్గంలోని జనసేన పార్టీ కుటుంబంతో కలిసి సమస్యలపై పోరాటం చేస్తూ 2024 లో జరిగే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని జనసేన, టిడిపి నేతలతో అందరితో కలిసి నేను ఒక్కడిగా పార్టీలో పనిచేస్తానని అన్నారు. ఆత్మీయ సమావేశానికి ముందుగా జీలగలగండి వద్ద కనివిని ఎరుగని భారీ ర్యాలీతో ఆహ్వానం పలికిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేస్తున్నన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ ఉపకార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి,చల్లపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, పూషడపు రత్న గోపాల్, చొడగం విమల కృష్ణ, నాగాయలంక మండల పార్టీ ఉపాధ్యక్షులు, గ్రామ పట్టణ అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎం.పి.టి.సి సభ్యులు, వార్డు మెంబర్లు, మండల కమిటీ సభ్యులు, సీనియర్ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసేన కుటుంబ సభ్యులు పలువురు పాల్గొని స్వాగతం పలికినవారిలో ఉండగా భారీగా జనసైనికులు, వీరమహిళలు జనసేన కుటుంబ సభ్యులు ర్యాలీలో వెంటరాగా ఆత్మీయ సమావేశం గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించగా పెద్ద ఎత్తున జనసైనికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన పార్టీకి అనుకూలంగా నినాదాలు చేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన జెండాని అవనిగడ్డలో ఎగురవేయడం ఖాయం అని నేతలందరూ ముక్తకంఠంతో పలికారు.

కృష్ణా జిల్లా హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: ఈ నెల 12, 13 తేదీల్లో రాజం పేట లో జరిగే అంతర జిల్లాల పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా బాలికల జట్టు ఎంపికలు శనివారం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగాయి.ఈ ఎంపికలో జిల్లా నలుమూలల నుంచి 35 మంది బాలికలు పాల్గొన్నారని అసోసియేషన్ అధ్యక్షుడు కె వి ఆర్ కిషోర్ తెలిపారు. ఎంపికల అనంతరం అసోసియేషన్ కార్యదర్శి జె.సింహాచలం జట్టును ప్రకటించారు.జిల్లా జట్టుకు బి.పుష్ప ,(కె. బి.ఎన్ కళాశాల)నాయకత్వం వహిస్తుండగా జట్టు సభ్యులుగా వి గీత శ్రీ, (ప్రభుత్వ కళాశాల ,కృష్ణ లంక),డి. చిన్ని(ఎస్ ఆర్ అర్ కళాశాల), షేక్. రేష్మా, వై. అంబిక, (అర్.సి.ఎం.విజయవాడ),జి. సుధారాణి, కె. సంజన, జి. సంకీర్తన, వి. లోహిత, పి. దుర్గాభవాని, పి. నికిత,(నున్న), జి. గంగా భవాని. హనుమాన్ జంక్షన్) లు ఎంపికయ్యారు.

క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర లక్ష్యం

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు 'ఆడుదాం ఆంధ్రా ' కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని సచివాలయం కన్వీనర్ కొండాయగుంట రాము అన్నారు. శనివారం దుర్గాపురంలోని సచివాలయం పరిధిలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులకు టీషర్ట్ , బ్యాట్లు, పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు పండుగ రోజని, రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏ రాష్ట్రంలో జరగని విధంగా గ్రామ స్థాయి నుండి లక్షలాధి మంది యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు క్రీడా స్ఫూర్తిని వెలిగించాలన్న ఉద్దేశ్యంతో యువతను మరింత ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు నడిపించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో లక్షలాధి మంది క్రీడాకారులు తమ ప్రతిభను చాటెందుకు తోడ్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ నాగ కీర్తి, సునీల్, రమేష్, రూపదేవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జె ఎం ఎస్ నాట్య వేద సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : జె ఎం ఎస్ నాట్యవేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ నెలవారీ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 7వ తేది ఆదివారం సాయంత్రం ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల కళా వేదికపై సంక్రాంతి సంబరాల జానపద నృత్య రూపకం ప్రదర్శితమవుతుందని అకాడమీ వ్యవస్థాపకుడు జంగం శ్రీనివాస చక్రవర్తి తెలిపారు. జంగం సోదరీమణులుగా శాస్త్రీయ నృత్య రంగాన గుర్తింపు పొందుతున్న మనీషా చక్రవర్తి, శిరీష చక్రవర్తిలు వారి శిష్య బృందంతో జానపద నృత్య రూపంలో ప్రదర్శనలిస్తారని తెలిపారు.

బంగూర్ తో శ్రీ సిమెంట్ కొత్త బ్రాండ్ గుర్తింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద సిమెంట్ తయారీదారుల్లో ఒకటైన శ్రీ సిమెంట్ లిమిటెడ్, దాని కార్పొరేట్ బ్రాండ్ గుర్తింపును పునరుద్ధరించినట్లు ప్రకటించింది. 'బంగూర్'ను మాస్టర్ బ్రాండ్ గా బహుళ బ్రాండ్ ఆఫర్లను అందించనుంది. కొత్త బంగూర్ బ్రాండ్ గుర్తింపు బిల్డ్ స్మార్ట్ ఆలోచనపై ఆధారపడింది బంగూర్ మాస్టర్ బ్రాండ్, కొత్త ప్రకటనల ప్రచారంతో ఆవిష్కరించబడింది, ప్రముఖ బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ బ్రాండ్ ప్రచారకర్తగా ఇది రూపొందించబడింది. ఈ సందర్భంగా సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖారీ మాట్లాడుతూ, మాస్టర్ బ్రాండ్ గా 'బంగూర్'ని విడుదల చేయడం, కస్టమర్ సెంటిమెంట్లు, పెరుగుతున్న ఆకాంక్షలకనుగుణంగా సమకాలీకరించబడిందని అన్నారు.

గెలాక్సీ అన్‌ప్యాక్డ్ 2024తో ఏఐ కొత్త యుగం ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విప్లవాత్మక మొబైల్ అనుభవం రాబోతోంది. మీరు జీవిస్తున్న, కనెక్ట్ అవుతున్న మరియు సృష్టించే విధానాన్ని సమూలంగా మార్చడానికి రూపొందించబడిన తాజా గెలాక్సీ ఆవిష్కరణలతో పూర్తి అవకాశాలతో కూడిన కొత్త శకాన్ని కనుగొనడానికి సిద్ధంగా ఉండండి. కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఇంకా అత్యంత తెలివైన మొబైల్ అనుభవం కోసం అధిక ప్రమాణాన్ని సెట్ చేస్తుంది. ఈ నెల 17న, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో అన్‌ప్యాక్డ్‌ని నిర్వహిస్తుంది.

అన్నదానం మహాదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): అన్నం పరబ్రహ్మ స్వరూపం అనీ,అన్నార్తులను ఆదుకోవడం మాధవ సేవ అని డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ అన్నారు. శనివారం బ్రహ్మ దేశం రవీంద్రనాథ్ జయంతి సందర్భముగా మాతృ దేవో భవ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు,దాత బ్రహ్మ దేశం రమాదేవి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు సొసైటీ కార్యదర్శి కొండా య గుంట రాము తెలియజేసారు.

పురిటిగడ్డలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పురిటిగడ్డ గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక చేనేత కాలనీలో 48వ బూత్ పరిధిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, జనసేన కలయికను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జి దేవభక్తుని గోపాలకృష్ణ, బూత్ ఇన్చార్జి దివి సత్యనారాయణ, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కైతేపల్లి శ్రీనివాసరావు, కాగితపు బసవరాజు, దేవభక్తుని సుధీర్ బాబు, రాజులపాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు తిరుప్పావైపాశురం పోటీలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శ్రీఆర్యవైశ్య సంఘం వారి సహకారంతో శనివారం స్థానిక గీతామందిరంలో మహిళలకు తిరుప్పావైపాశుర పోటీలు జరిగాయి. 30 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఒక్కొక్కరు ఒక్కొక్క పాశురము పాడి అర్ధము, అంతరార్థము వివరించటం జరిగింది. రామానుజ జీయర్ స్వామి శిష్యులైన గుడిమళ్ల శ్రీనివాస శ్రీకర్, వాసవీక్లబ్ అధ్యక్షులు గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కొల్లిపర నళిని ప్రధమ బహుమతి, వరదా నాగమణి రెండవ బహుమతి, విస్సవంశెట్టి దుర్గాలక్ష్మి మూడవ బహుమతి సాధించగా, పోటీలో పాల్గొన్న వారందరికీ కన్సొలేషన్ బహుమతులు అందించారు. కృష్ణాజిల్లా ఆర్యవైశ్య ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా బహుమతులు వితరణగా అందచేశారు.

యువతను మోసగించిన జగన్ : దండమూడి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మోసగించారని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు దండమూడి చౌదరి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే ఆలోచనలు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి నేడు మచ్చుకైనా కనిపించడం లేదని, ప్రతి సంవత్సరం మోగా డిఎస్సి వేస్తాను, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఒక్క సారి అవకాశం ఇవ్వమంటూ అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్.పి.టి.సి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు రావి రత్నగిరి, పెదపాలెం ఉపసర్పంచ్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

టీడీపీ మహాసభకు భారీ సంఖ్యలో జనసైనికులు హాజరు కావాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండల జనసేన పార్టీ నాయకులకు, పవన్ కళ్యాణ్ అభిమానులకు, సానుభూతిపరులకు, కార్యకర్తలకు ,జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతలపాటి. వెంకట కృష్ణారావు తిరువూరు తెలుగుదేశం పార్టీ మహాసభకు భారీగా తరలిరావాలని శనివారం నాడు పిలుపునిచ్చారు . ఆదివారం తిరువూరులో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా. చంద్రబాబు నాయుడు, విజయవా పార్లమెంటు పరిధిలోని జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరవుతున్నారు. కావున గంపలగూడెం మండలంలోని అన్ని గ్రామాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా తరలిరావాలని పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు జనసైనికులు అందరూ కూడా ఉదయం 9:30 కల్లా మండలంలోని తోట మూల రింగ్ సెంటర్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా బదేరును. మీ మీ గ్రామాల నుంచి ఆటోలు, బైకులు, అన్ని కూడా రింగ్ సెంటర్ వద్దకు వచ్చి విధంగా చూసుకోవాలని మండల పార్టీ నాయకులను, కార్యకర్తలను, అలాగే గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యు లకు జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతలపాటి. వెంకటేశ్వరావు తెలిపారు.

క్రమశిక్షణతో ఉన్నత జీవితం - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రాంతీయ అధికారి శేఖర్ చంద్ర

విశాలాంధ్ర-విజయవాడ : క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారా సమాజంలో గౌరవం, ఉన్నత స్థాయి జీవితం పొందవచ్చునని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రాంతీయ అధికారి శేఖర్ చంద్ర అన్నారు. ఎనికెపాడు లోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల 39 వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేడు విద్యాబోధనలో వచ్చిన మార్పులు ఈ తరం బాల బాలికలకు ఒక వరమన్నారు. గతంలో కంటే ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులు సరళమైన పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన వ్యాయామ ప్రదర్శనలు అద్భుతంగా సాగాయి. ముఖ్యంగా అగ్నికీలల మధ్యనుంచి విద్యార్థులు అవలీలగా దూకటం ప్రత్యేకంగా ఆకర్షించింది. చిన్నారులు ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎం. గోవిందరావు, విద్యా భారతి క్షేత్ర శిశు వాటిక ప్రముఖ్ కోవెల శ్రీనివాసాచార్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి, డాక్టర్ ఉప్పులూరి చంద్రతేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వి.ఎస్. సీతామహాలక్ష్మి తదితరులతో పాటు పలువురు నగర, విద్యారంగ ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ఉప ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ పర్యవేక్షించారు.

అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని, కోరుతూ గత 26 రోజులుగా అందోళనలు కొనసాగిస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా ఎస్మాచట్టాన్ని ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యగా ఉందని తక్షణం దానిని ఉపసంహరించుకుని వారి సమస్యలు పరిష్కరించాలని వారు చేస్తున్న అందోళనకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) పూర్తి మద్దతుగా ఉంటామని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు మేకా వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనంతో పని చేస్తున్న అంగన్వాడిలకు ఎస్మా చట్టం వర్తించదనే విషయం సీఎం ఆలోచించాలన్నారు. ఎస్మా చట్టం ప్రభుత్వానికి ఎంత అవసరమో ప్రభుత్వ పథకం లో పనిచేస్తున్నటువంటి లక్ష ఆరువేల మంది అక్కాచెల్లెమ్మల సమస్య కూడా అంతే ప్రాధాన్యత అనే విషయం గుర్తించి తక్షణమే ముఖ్యమంత్రి ఆత్మ విమర్శ చేసుకొని అంగన్వాడీలను పిలిపించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత కొన్ని రోజుల నుంచి మున్సిపాలిటీ కార్మికులు సమ్మెలో ఉన్నారు. వారి సమస్యలు కుడా తక్షణం పరిష్కరించాలని ఇప్పటికే చేస్తా నగరాలలో పట్టణాలలో మున్సిపాలిటీ కార్మికులు పనిచేయకపోతే డ్రైనేజీ వ్యవస్థ గాని, చెత్త గాని ఎక్కడికి అక్కడే పేరుకుపోయి ప్రజల అరోగ్య వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోతుం దన్నారు. జగన్‌కు రాబోయే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి ఎలా రావాలి అనే శ్రద్ధ తప్పితే ప్రజల సమస్యల పైన ప్రజాపాలన పైన గాని ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం జానకిరామ్ ప్రసాద్, ప్రచార కార్యదర్శి కంభంపాటి మోజేష, తొమ్మండ్రు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

టీడీపీలో 70 మంది యువత రావడం అభినందనీయం - వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తున్న పలు సంక్షేమ పథకలకు అకరిస్తులై పలు పార్టీలకు చెందిన యువత టిడిపిలో రావడం అభినందనీయమని గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో స్థానిక 14వ వార్డుకు చెందిన పలు పార్టీలకు చెందిన 70 మంది యువతకు ఇన్‌చార్జి వెనిగండ్ల రాము టిడిపి పార్టీ కండువా కప్పి అహ్వానించారు. ఈ సందర్భంగా 14వ వార్డుకు చెందిన కె.ప్రసాద్, శివనాగరాజులు మాట్లాడతూ కొంత మంది నాయకులు బడుగు బలహీన వర్గాల ప్రజలను గాలికి వదిలేసి దాచుకోవటం దోచుకోవటం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. వెనిగండ్ల రాము చేస్తున్న సేవా భావాలు నచ్చి టిడిపిలోకి రావుడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలలో వెనిగండ్ల రాము గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధద్యక్షుడు దింట్యాల రాంబాబు, తదితరలు పాల్గొన్నారు.

26వ వారం కొనసాగిన అన్నదానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో 26 వ వారం అన్నదానం కొనసాగింది. ఆంధ్రా అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్రబృందం ఆధ్వర్యంలో వంతెన సెంటర్‌లో గల కోనసీమ కొబ్బరి అన్నం ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 26 వ వారం పూర్తి అయ్యింది. రేపల్లె అర్జునరావు నాగలక్ష్మీ ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం 200 మందికి నిర్వహించారు. ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాబు,తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులు వారు సేవలందించారు.

ఆధునికత విలువలకు అద్దం కొత్త సత్యనారాయణమూర్తి రచనలు

ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎ ఎం డి ఇంతియాజ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఆచార్య కొత్త సచ్చినాదనంద మూర్తి రచనలు భారతీయ తాత్విక విలువలకు ఆధునికతకు అద్దం పడతాయని మైనారిటీ సంక్షేమ శాఖ కమీషనర్ ఏఎండీ ఇంతియాజ్ అన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాధ రెడ్డి సాహిత్య వేదికపై ఆయన 'ఇదీ మన భారతీయం' పేరుతో వెలువరించిన కొత్త సచ్చిదానందమూర్తి స్నాతకోత్సవ ఉపాన్యాసాల అనువాద కదంబాన్ని ఆవిష్కరించారు. సచ్చిదానంద మూర్తి తనయుడు రఘునాథ్ ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు. కుటుంబ సభ్యులు కొత్త శ్రీనివాస్ మొదటి ప్రతిని స్వీకరించారు. ఆచార్యులు, జంపాల రాజేష్, వెలగా జోషి, కొత్త రమేష్, డా. నారాయణరావు, పుస్తకమహోత్సవ సంఘం గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీడియస్పీ మోహనరావులు కొత్త సచ్చినాదనంద మూర్తి రచనాకృషిని వివరించారు. డా. గుమ్మా సాంబశివరావు సభను అధ్యక్షత వహించి మాట్లాడుతూ కొత్త సత్యనారాయణమూర్తి విద్యావేత్త ఆర్థిక వ్యక్తాన్ని అనేక విశ్వవిద్యాలయాలు ఆహ్వానించగా ప్రసంగ పాటాలను ఇది మన భారతీయం అనే పుస్తకంలో ఆధునీకతను ప్రాచీన సంస్కరణ నిలవించి పొందుపర్చారని తెలిపారు.

సంస్కృతి వైభవం భారతం చాగంటి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): వ్యక్తుల జీవితాల కోణంలో అధ్యయనం చేస్తే మహాభారతాన్ని మించిన వ్యక్తిత్వ వికాస గ్రంధం లేదని ప్రవచనకారుడు చాగంటి కోటేశ్వరరావు చెప్పారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాధ రెడ్డి సాహిత్య వేదికపై ఆయన 'నేటి భారతంలో మహాభారత ప్రస్తావనార్హత' అనే అంశంపై ప్రసంగించారు. మహాభారత పఠనం వల్ల నిజ జీవితంలో మానవీయ విలువలు పెరుగుతాయనే నమ్మకంతోనే రాజరాజనరేంద్రుడు వ్యాసభారతాన్ని తెనిగించే పనికి సంకల్పించాడని చెప్పారు. సామాన్యులకు వేదధర్మం యొక్క మర్మం సులువుగా అందించడానికే వ్యాసుడు మహాభారతం రచించాడని ఆయన చెప్పారు. మానవులలోని అంతరంగ సంస్కారాన్ని పరిణితి చెందించే శక్తి సంస్కృతికి ఉందన్నారు. అలాంటి సంస్కృతిని బలంగా ప్రజలలోకి తీసుకువెళ్లగలిగే శక్తి కళలకు ఉందన్నారు. అలాంటి కళలలో సాహిత్యానికీ, కావ్యాలకు అగ్రస్థానముందన్నారు. భారతీయ కుటుంబధర్మాన్ని పాండవసోదరుల ప్రవర్తన ద్వారా తెలుసుకోవచ్చన్నారు. భారతంలో వ్యక్తుల మానసిక సంఘర్షణ, తీవ్రమైన ఉద్వేగాలకు లోనైప్పుడు కూడా ధర్మానికి కట్టుబడి ఉండటాన్ని గమనించవచ్చన్నారు. కుంతీదేవి జీవితాన్ని ఉదాహరణగా తీసుకుని వ్యక్తిగతంగా ఎన్నో ఉత్థానపతనాలు వచ్చినా ధర్మం తప్పకుండా జీవించడం తెలుసుకోవచ్చన్నారు. గాంధారిలాంటి పాత్రతో 'ధర్మం ఎక్కడుందో అక్కడ విజయం కలగాలని' దీవింపజేయడం మహాభారతంలో విశిష్టత అన్నారు. బలహీనతలు ఒక మనిషిని ఎలా తల్లకిందులు చేస్తాయో, ప్రతిభ ఎంత ఉన్నా, బలహీనతలు ఉన్నప్పుడు అది ఎంత వ్యర్థమవుతుందో శల్యుని పాత్ర ద్వారా తెలుసుకోవచ్చన్నారు. సైంధవుని పాత్రను ఉదాహరణగా తీసుకుని వ్యక్తులు అహంకారం వారిని ఎంత నిర్వీర్యం చేస్తుందో తెలుసుకోవచ్చన్నారు. మహాభారతం అధ్యయనం చేస్తే ఆత్మపరిశీలన చేసుకునే శక్తి వ్యక్తులకు అలవడుతుందన్నారు. పిల్లలు మహాభారత కథలను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా విదురనీతిని అధ్యయనం చేయాలన్నారు. మహాభారతంలో ధర్మమంతా 'ఒరులేయవి యొనరించిన' పద్యంలో ఉందన్నారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుగారి 'శ్రీమదాంధ్ర మహాభారత ప్రవచనం' గ్రంధాన్ని జస్టిస్ దుర్వాసుల వి ఎస్. ఎస్. సోమయాజులు ఆవిష్కరించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ ప్రథమప్రతిని స్వీకరించారు. సభను నిర్వహించిన ఎమెస్కో విజయకుమార్ మాట్లాడుతూ పురాణకారుల ఆత్మను గ్రహించి, ఆ స్ఫూర్తిని శ్రోతలకు అందించగల ప్రతిభ చాగంటి కోటేశ్వరరావుగారి ప్రత్యేకత అన్నారు. పౌరులు ఉన్నత వ్యక్తిత్వం గల వాళ్లైతేనే సమాజంలో శాంతి విలసిల్లుతుందన్నారు. పౌరుల్లో ధర్మనిరతిని పెంచేందుకు మహాభారతంలాంటి గ్రంధాలు ఉపయోగపడుతుందన్నారు.

కథకులు పరోక్ష సలహాదారులు : రవాణా అధికారి ఎస్ వి ప్రసాద్

సుతిమెత్తగా, పరోక్షంగానైనా పాఠకులకు మనసుకు హత్తుకునే విధంగా హితబోధలు చేయగల శక్తి మంచి కథకులకు మాత్రమే ఉందని రవాణాశాఖ అధికారి డా. యస్‌వీ ప్రసాద్ అన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం పదో రోజు శనివారం కేతు విశ్వనాధ రెడ్డి సాహిత్య వేదికపై ఆయన పాత్రికేయుడు కరణం కల్యాణ కృష్ణ రచించిన 'అనగనగా కరణం కథలు' సంపుటిని ఆవిష్కరించారు. కవులు, రచయితలు తమ అంతరంగ ఘర్షణను అందరికీ నచ్చేలా వ్యక్తీకరించగలగడం ద్వారా సమాజంలోని కీలక, సున్నితాంశాలపై దృష్టిపెట్టేలా చేయగలుగుతారన్నారు. వేగవంతమైన నేటి సమాజంలో కథకుల అవసరం, కథల అవసరం చాలా ఉన్నా, ఆదరణ మాత్రం తగ్గడం దురదృష్టమన్నారు. సభకు అధ్యక్షత వహించిన కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కథలలో, కవిత్వంలో ఉన్న రసస్ఫూర్తిని మార్కెటింగ్ మాయాజాలం నుంచి కాపాడాలంటే చిన్న కథకులను ప్రోత్సహించి, వారి రచనలను ఆదరించాలన్నారు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చక్కని కథా ప్రపంచంగా మలచినందుకు రచయితను అభినందించారు. పాత్రికేయులు నండూరి రాజగోపాల్ మాట్లాడుతూ కల్యాణ కృష్ణ కథలు మధ్యతరగతి జీవితంలోని విశిష్టకోణాలను ఆవిష్కరించారన్నారు. రాసినవి కొద్ది కథలే అయినా భావవ్యక్తీకరణలో, కథనశిల్పంలో ఆయన సాధించిన పరిణితి తెలుస్తుందన్నారు. దూరదర్శన్ ప్రయోక్త పురాణం విజయదుర్గ మాట్లాడుతూ కల్యాణ్ కథల్లో మహిళా పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రచయిత కరణం కల్యాణ కృష్ణ, విమర్శకురాలు సుధామురళి ప్రసంగించారు.

భీమేశ్వరస్వామి అలయ నిర్మాణానికి వితరణ అభినందనీయం : చంద్రాల

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీభీమేశ్వరస్వామి అలయ అభివృద్ధి పనులకు రజగోపురం నిర్మాణం కోసం శనివారం మోహనలాల్ రాజేంద్రకుమార్ తన తల్లి శాంతిదేవి జ్ఞాపకార్థం రూ. 25వేల 116లు అందజేయడం అభినందనీయమాని అలయ అభివృద్ధి కమిటి చైర్మన్ చంద్రరాల హరిరాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో అలయ ఇఓ షణ్ముగం నటరాజన్, కమిటి సభ్యులు తుంపూడి నాగవెంకటసాంబశివరావు, జోగా సూర్యప్రకాశరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాసరావు, పోకూరి లక్ష్మివెంకటసుబ్రహ్మణ్యం, రాజనాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.